జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 22 | మే | 2026 ◆ పేజీలు : 5



# భానుడి ప్రతాపం... నిర్మానుష్యంగా ఖమ్మం వీధులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** ఖమ్మం నగరంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఉదయం 9 గంటల నుంచే సూర్యుడు నిప్పుల చెరుగు తుండటంతో ఎండ తీవ్రత రికార్డు స్థాయిలో నమోదవుతోంది. ఉదయం నుంచే మొదలవుతున్న తీవ్రమైన వడగాల్పులు

మిగతా 2 లో...



# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం..

## మంత్రి పొంగులేటి

- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభం
- అటవీ - రెవెన్యూ భూ సమస్యలకు శాశ్వత పరిష్కారానికి చర్యలు
- ధరణి సమస్యల పరిష్కారానికి భూ భారతి ద్వారా రీ సర్వే
- సత్తుపల్లిలో రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన సదస్సులో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**సత్తుపల్లి మే21(ప్రజా జ్యోతి)** ప్రతి అర్హులైన పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ,రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం సత్తుపల్లిలోని ఎంఆర్ గార్డెన్స్‌లో సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలా లకు సంబంధించి రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యల అంశాలపై నిర్వహించిన రెవెన్యూ సదస్సు కార్యక్రమం లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా నిలిచే ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలు ఎన్నుకున్నారని, అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ,ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్

మిగతా 2 లో...

# 3 నెలల్లో నర్సింహులగూడెం నుంచి గోప తండా బీటీ రోడ్డు పూర్తి చేయాలి



- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- నర్సింహులగూడెం అభివృద్ధికి ఇప్పటికే 17 కోట్ల నిధులు మంజూరు
- రూ.7.15 కోట్లతో నర్సింహులగూడెం – గోప తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన
- కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** 3 నెలల్లో నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు బీటీ రోడ్డు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంబంధిత

మిగతా 3 లో...

# కిష్టారం సొసైటీ అధ్యక్షుడిగా చింతాల లక్ష్మీనారాయణ

- ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన చింతాల
- సొసైటీ అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లు



**సత్తుపల్లి మే21(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొసైటీ అధ్యక్ష పదవులు పదవీకాలం పెంచడంతో, మండల పరిధిలోని కిష్టారం సొసైటీ డైరెక్టర్ల ఆధ్వర్యంలో చింతాల లక్ష్మీనారాయణ ను అందరూ కలిసి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యక్ష పదవికి సహకరించిన స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

మిగతా 2 లో...

- చోద్యం చూస్తున్న ఆంధ్ర, తెలంగాణ అధికారులు
- ఇసుక అక్రమ రవాణాకు ఆంధ్ర తెలంగాణ బోర్డర్ చెక్పోస్ట్ పోలీసుల అండదండలు ?
- నిత్యం పదులకొద్దీ సంఖ్యల్లో ఇసుక టిప్పర్లు
- అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలోనే వీరి దందా
- ఇసుక బకాసురులతో ఆంధ్ర తెలంగాణ పోలీసుల కుమ్మక్కు .?
- నెంబర్ ప్లేట్ లేని టిప్పర్లతోనే ఈ ఇసుక దందా
- ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించాలి



3

# ఆంధ్ర టు తెలంగాణ.. ఆగని ఇసుక దందా

ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇసుక దందాతో తెలంగాణకు కోట్ల ఆదాయానికి గండి పడుతుంది. ఆంధ్ర నుండి తెలంగాణకు ఈ అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.

బోనకల్, ప్రజాజ్యోతి

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం..













(మొదటి పేజీ తరువాయి...)

గురుకులాల్లో డైట్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీల పెంపు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు.గత పాలకులు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టినా, సంక్షేమాన్ని ఆపకుండా రైతును రాజుగా చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం వచ్చిన మొదటి సంవత్సరంలోనే 72 వేల ఉద్యోగాలు కల్పించామని, త్వరలో కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని పేర్కొన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఇప్పటివరకు 1.25 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని, జూన్ నాటికి మరో లక్ష ఇండ్లు పూర్తవుతాయని తెలిపారు. జూన్ 2న ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవు తుందని వెల్లడించారు. ఇల్లు నిర్మించుకుంటున్న పేదల ఖాతాల్లో నేరుగా రూ ..5లక్షల రూపాయల సహాయం జమ చేస్తున్నామని, ప్రతి సోమవారం నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. పాలేరు ప్రజాదర్బార్‌లో వచ్చిన 22 వేల దరఖాస్తుల్లో 9,500 దరఖాస్తులు గృహాలకు సంబంధించినవేనని చెప్పారు.అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలు, రెవెన్యూ శాఖలో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చెప్పారు. ధరణి కారణంగా ఏర్పడిన భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. బేతుపల్లి, నారాయణపురం పరిసర గ్రామాల్లోని భూములను అధికారులు సర్వే చేసి, పొజిషన్‌లో ఉన్న అర్హులకు పట్టాదారు పాస్ పుస్తకాలు అందించాలని ఆదేశించారు. రుద్రాక్షపల్లి, బుగ్గపాడు, వెంకటగిరి, తదితర గ్రామాల్లో ఉన్న అటవీ-రెవెన్యూ సరిహద్దు వివాదాలను వర్షాకాలం లోపు జాయింట్ సర్వే ద్వారా పరిష్కరించాలని సూచించారు. ఇసుక, మట్టి వంటి చిన్న చిన్న కారణాలతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని అధికారులను ఆదేశించారు. ముల్కలపల్లిలో కొత్త ఇసుక రీచ్ మంజూరు చేశామని, అక్కడి నుంచి నాణ్యమైన ఇసుక సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని, న్యాయబద్ధమైన ప్రతి సమస్య పరిష్కారం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ సత్తుపల్లి పరిధిలోని రెవెన్యూ, గృహ నిర్మాణం, అటవీ భూముల సమస్యలపై సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. పాలేరు నియోజకవర్గ ప్రజా దర్బార్ కార్యక్రమంలో 22 వేల దరఖాస్తులు అందాయని, వాటిలో 14 వేల దరఖాస్తుల విచారణ పూర్తయిందన్నారు. ప్రతి దరఖాస్తును అర్హత ఆధారంగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన అనేక సమస్యలు రీ సర్వే ద్వారా పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. తిరుమలాయపాలెం మండలంలో రీ సర్వే నిర్వహిస్తున్నామని చెప్పారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు కనీస స్థాయిలో కూడా ఇండ్లు మంజూరు కాలేదన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు కూడా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ వంటి మౌళిక వసతులకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాతే కల్పించామని తెలిపారు.మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, వాటిలో 1,500 ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించామని, రాష్ట్రం లోనే ఇందిరమ్మ పథకం అమలులో సత్తుపల్లి నియోజకవర్గం ముందంజలో ఉందన్నారు. జూన్ 2 నుంచి ఇందిరమ్మ ఇండ్ల రెండవ విడత ప్రారంభమవుతుందని చెప్పారు.సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న 18 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇండ్ల స్థలాలుగా మార్చి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం అనుమతించా లని మంత్రిని కోరారు. అటవీ శాఖ అధికారులు చిన్న, చిన్న అంశాలకు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ విధానం మారాలని అన్నారు. చంద్రాయపాలెం, బుగ్గపాడు, రామచంద్రపురం, ఏరుగట్ల గ్రామాలలో అటవీ-రెవెన్యూ శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి రైతులకు పట్టాలు అందించాలని, నారాయణపురం గ్రామంలోని ఆర్ఎస్ఆర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వాల వల్ల ఏర్పడిన భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం భూ భారతి పోర్టల్‌ను ప్రవేశపెట్టిందన్నారు. లైసెన్స్డ్ సర్వేయర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి లైసెన్సులు మంజూరు చేసినట్లు చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందని, సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో ఉన్న రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచిం చారు. గతంలో పట్టా ఉండి ప్రస్తు తం పట్టాలు లేని రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసిపి వసుంధర యాదవ్, సత్తుపల్లి ఎఫ్.డి.ఓ. మంజుల, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, ఏఎంసి లు నీరజా ప్రభాకర్, దోమ ఆనంద్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ల, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కిష్టారం సొసైటీ అధ్యక్షుడిగా చింతాల లక్ష్మినారాయణ



(మొదటి పేజీ తరువాయి...)

ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. గతంలో సొసైటీ డైరెక్టర్ గా పనిచేశానని, నాపై నమ్మకంతో మరింత బాధ్యత పెంచినందుకు ఖచ్చితంగా రైతులకు మెరుగైన సేవలందిస్తానని, రైతుల పంట కొనుగోలు విషయంలో, వారికి అందించే రుణాలలో, జీలుగు విత్తనాలలో ఎటువంటి స్వార్థం లేకుండా మంచి పరిపాలన వారికి అందజేస్తానని తెలిపారు. సొసైటీ పరిధిలోని ఏ నిర్ణయం తీసుకున్న అందరి సమక్షంలో రైతుల అభివృద్ధి కోసం,కలిసి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పదవి రావడం పట్ల రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయనను శాలువాతో అభినందించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్లు నరుకుల్ల అప్పారావు, పల్లె రామకృష్ణ,జువ్వాజి అప్పారావు, బొమ్మరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, కుమారి, దుర్గ, లోకేశ్వరరావు, కుంజా రాము, సిబ్బంది రాంబాబు, గణపతి రెడ్డి,కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు ఉన్నారు.

## భానుడి ప్రతాపం... నిర్మానుష్యంగా ఖమ్మం వీధులు





(మొదటి పేజీ తరువాయి...)

, ఎండ వేడికి ప్రజలు బయటకు రావడానికే జంకుతున్నారు. సాధారణంగా నిత్యం వేలాది మందితో, వాహనాల రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా ఉండే నగరంలోని ప్రధాన కూడళ్లు ప్రస్తుతం జనం లేక వెలవెలబోతున్నాయి. ఎండ తీవ్రత ఏ స్థాయిలో ఉందంటే నగరంలోని రోడ్లన్నీ జనసంచారం లేక "జనగణమన" అంటూ వెక్కిరిస్తున్నట్లుగా పూర్తిగా నిర్మానుష్యంగా మారిపోయాయి.ముఖ్యంగా నగరంలో అత్యంత కీలకమైన ప్రాంతాలైన పాతలు బస్టాండ్ సెంటర్ కొత్త బస్టాండ్ ఆవరణ ఎన్టీఆర్ సర్కిల్ జడ్పీ సెంటర్ వంటి ప్రధాన కూడళ్లలో ఎక్కడ చూసినా రోడ్లన్నీ బోసిపోయి కనిపిస్తున్నాయి. వ్యాపార సముదాయాలు సైతం కస్టమర్లు లేక వెలవెలబోతున్నాయి. మధ్యాహ్నం సమయం కాకముందే రోడ్లపై కర్ఫ్యూ వాతావరణం తలపిస్తోంది. అత్యవసర పనులు ఉంటే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావడం లేదు.ప్రయాణికులు లేక అటు బస్సులు, ఇటు ఆటోలు కూడా ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రాగల కొన్ని రోజుల పాటు ఎండలు ఇలాగే కొనసాగే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్ కు గురికాకుండా నీరు,మజ్జిగ, కొబ్బరిబొండాలు ఎక్కువగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మధ్యాహ్నం వేళల్లో బయటకు రాకుండా ఇళ్లలోనే సురక్షితంగా ఉండాలని అధికారులు కోరుతున్నారు.

- చోద్యం చూస్తున్న ఆంధ్ర, తెలంగాణ అధికారులు
- ఇసుక అక్రమ రవాణాకు ఆంధ్ర తెలంగాణ బోర్డర్ చెక్పోస్ట్ పోలీసుల అండదండలు ?
- నిత్యం పదులకొద్దీ సంఖ్యల్లో ఇసుక టిప్పర్లు
- అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలోనే వీరి దందా
- ఇసుక బకాసురులతో ఆంధ్ర తెలంగాణ పోలీసుల కుమ్మక్కు .?
- నెంబర్ ప్లేట్ లేని టిప్పర్లతోనే ఈ ఇసుక దందా
- ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించాలి



## ఆంధ్ర టు తెలంగాణ..
# ఆగని ఇసుక దందా

**ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణకు నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుంది. ఇసుక దందాతో తెలంగాణకు కోట్ల ఆదాయానికి గండి పడుతుంది. ఆంధ్ర నుండి తెలంగాణకు ఈ అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది.**

- బోనకల్, ప్రజాజ్యోతి

ఆంధ్ర నుండి తెలంగాణకు ఎటువంటి పనులు చెల్లించకుండా అక్రమ ఇసుక రవాణా దారులు పదుల సంఖ్యలో నెంబర్ ప్లేట్లు లేని టిప్పర్లతో ఇసుక రవాణా చేస్తున్నారు. ప్రతిరోజు పదుల సంఖ్యలో ఇసుక టిప్పర్లు వత్సవాయి బోనకల్లుకు మధ్యలో ఉన్న ఆంధ్ర తెలంగాణ సరిహద్దు బోర్డర్ దాటి తెలంగాణలోకి ప్రవేశించి ఇసుక దందాను కొనసాగిస్తున్నారు. అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడడం మరిచారు. అయితే ముఖ్యంగా ఇసుక బకాసురులకు ఆంధ్ర తెలంగాణ సరిహద్దు బోర్డర్ లో ఉన్న ఆంధ్ర పోలీసులు కొమ్ముకాస్తున్నట్లు బహిరంగంగా అంటున్నారు.? లారీలు ఏ సమయంలో రావాలో ఏ సమయంలో రాకూడదు వారే సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తుంది.? ఒక ఇసుక అక్రమ రవాణా దారుడు బోర్డర్ దాటి తెలంగాణ లోకు ప్రవేశించిందంటే అక్కడ ఆంధ్ర పోలీసుల సహాయం చాలా చాలా ఉన్నట్లు తెలుస్తుంది.? దానికి తోడు తెలంగాణ పోలీసుల సహాయం కూడా ఉన్నదనేది విశ్వసనీయ సమాచారం.?

అక్రమంగా ఇసుక రవాణా చేసే ఇసుక దందాదారుడు ఆంధ్రా నుంచి తెలంగాణలోకి ప్రవేశించి అర్ధరాత్రి టిప్పర్లకు నెంబర్ ప్లేట్లు లేకుండా అక్రమ ఇసుక రవాణాను చేపడుతున్నారు. ఎవరి అండదండలతో ఆంధ్రా నుండి తెలంగాణకు ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నాడో ఎవరికి అర్థం కాని పరిస్థితి. ఆంధ్ర తెలంగాణ అధికారులతో కుమ్మక్కై ఈ ఇసుక అక్రమ రవాణా చేపడుతున్నట్లు మండలంలో పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ఆంధ్ర నుండి తెలంగాణకు ప్రతిరోజు అర్ధరాత్రి ఇసుక అక్రమ రవాణా భారీగా కొనసాగుతుంది. వీరికి ఆంధ్ర తెలంగాణ అధికారుల అండదండలు కూడా బాగానే ఉన్నాయని విశ్వసనీయ సమాచారం.?

ఈ ఇసుక అక్రమ రవాణా దారులను అరికట్టాలంటే పై అధికారులు రావాల్సిందేనా లేక మండల అధికారులు అరికడతారా అనేది తెలియాలి. పోలీస్ అధికారులు రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించిన సరే ఫలితం లేకుండా పోయింది. ఆంధ్రాలో ఇసుక ఉచితంగా ఇవ్వడంతో దాన్ని అక్రమంగా తవ్వి సరిహద్దు దాటిస్తున్నారు.

తెలంగాణలో ఇసుకకు ఉన్న డిమాండ్ ను ఆంధ్ర ఇసుక బకాసురులు క్యాష్ చేసుకొని రాత్రికి రాత్రే భారీ లారీలతో ఇసుకను తరలిస్తూ కోట్లు గడిస్తున్నారు. ఇంత బహిరంగంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందంటే ఆంధ్ర తెలంగాణ అధికారులకు ముడుపులు చెల్లించి వారి దందా కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది.? ఆంధ్ర అధికారులే కాకుండా తెలంగాణ అధికారుల అండదండలు కూడా ఈ ఇసుక మాఫియాకు పుష్కలంగా ఉన్నట్లు తెలుస్తుంది.? ప్రతిరోజు పదుల సంఖ్యలో లారీలు ఇసుక లోడు చేసుకొని ఆంధ్ర తెలంగాణ సరిహద్దు బోర్డర్ను అధికారులే దాటిస్తున్నట్లు చర్చలు నడుస్తున్నాయి.? అంతర్ రాష్ట్ర నిబంధనలకు చెల్లించాల్సిన పన్నులకు నీ ఇసుక మాఫియా దారులు పంగనామం పెడుతూ ఈ అక్రమ ఇసుక రవాణా కొనసాగిస్తున్నారు. తనిఖీ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై విమర్శలు జోరుగా వస్తున్నాయి. ఆంధ్ర బోర్డర్ నుండి తెలంగాణకు ప్రవేశిస్తున్న అక్రమ ఇసుక లారీలను గ్రామస్తులు చూసి ఏమిటి ఈ దందా అంటూ అనుకుంటున్నారు. అధికారులకు తెలిసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి సరిహద్దు బోర్డర్ దగ్గర తనిఖీలు ముమ్మరం చేయాలని, అక్రమంగా ఆంధ్ర నుండి తెలంగాణకు ఇసుక తరలిస్తున్న లారీలపై కేసులు నమోదు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండలవాసులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## 3 నెలల్లో నర్సింహులగూడెం నుంచి గోప తండా బీటీ రోడ్డు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులకు సూచించారు.కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా వద్ద నర్సింహులగూడెం నుంచి గోప తండా వరకు 7 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌తో కలిసి గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎంపీగా ఉన్న సమయంలో ఈ రహదారి సమస్యల కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎన్నోసార్లు ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో నేడు మంత్రి స్థాయికి ఎదిగానని, మంత్రి హోదాలో ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన అన్ని నిధులను మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.7 కోట్ల 15 లక్షల వ్యయంతో చేపట్టిన ఈ బీటీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహిస్తామని వెల్లడించారు. నర్సింహులగూడెం గ్రామ అభివృద్ధికి ఇప్పటి వరకు మొత్తం 17 కోట్ల నిధులనుమంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.గురుకులాల్లో డైట్ ఛార్జీలను 40 శాతం పెంచడంతో పాటు కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు తెలిపారు. యువతకు 72 వేల ఉద్యోగాలు కల్పించామని, రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ అమలు చేశామని మంత్రి పేర్కొన్నారు. సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ★ ఖమ్మం జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ఎర్రగడ్డ తండా బీటీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పనుల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేసి నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ పంచాయతీ రాజ్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సర్పంచులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన పార్టీలోకి గున్నాల సురేష్ చేరిక

- వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు




**వైరా మే 21 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డుకు చెందిన గున్నాల సురేష్ బాబు టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితుడై కవితమ్మ గారి సిద్ధాంతాలు నచ్చి గురువారం పార్టీలోకి రావడం జరిగింది. వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పార్టీ రాబోవు కాలంలో ప్రజల ఆశీర్వాదంతోని అధికారంలోకి వస్తుందని, కవితమ్మ పంచజన్య సిద్ధాంతం ప్రజలకు అందిస్తారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం పార్టీ కృషి చేస్తుందని అన్నారు. విద్య, వైద్యం ఉచితంగా అందించటమే కవితమ్మ పార్టీ లక్ష్యమని తెలిపారు. సామాజిక తెలంగాణ, రైతుల సంక్షేమం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి పార్టీ ధ్యేయమని ఆయన అన్నారు. రాబోవు రెండేళ్లలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపుతుందని జగదీష్ పేర్కొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ప్రజావాణి కార్యక్రమం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన నిర్వహించనైనది.పలు సమస్యలపై విజ్ఞాపన పత్రాలు అందించేందుకు కొందరు వికలాంగులు రాగా వారికోసం స్వయంగా వారి వద్దకే వచ్చి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి ప్రజావాణి కార్యక్రమంలో 20 దరఖాస్తులు అందాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని దరఖాస్తు దారులకు తెలిపారు.అదే విధంగా ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి గురువారం నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్, దామా స్వరూప, ఇజ్జగాని శ్రీలత, బ్రహ్మారెడ్డి, ప్రతిభారెడ్డి, ఆరెంపుల రవి, ముక్రం అలీ ఖాన్,భవాని ,కాపా సుధాకర్, గోవిందు శ్రీనివాస్,కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మండలంలో పలు కార్యక్రమలకు హాజరైన బిఆర్ఎస్ నాయకులు





**చింతకాని మే21 ప్రజా జ్యోతి ప్రతినిధి :**మండల పరిధిలోని తిమ్మినేని పాలెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల సుడిగాలి పర్యటన మొదటగా ఇటీవల కాలంలో వివాహం అయినా జడ రమేష్ దివ్య దంపతులను ఆశీర్వధించటం జరిగింది మాజీ ఎంపీటీసీ దారేల్లి ప్రభుదానం దశదిన కార్యక్రమం కు హాజరై నివాళులు అర్పించటం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మంకెన రమేష్ బిఆర్ఎస్ పార్టీ చింతకాని మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతు రావు మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాల పాటి లచ్చయ్య బండి రామారావు షేక్ మీరా సాహెబ్ జయరాజు దారెల్లి రాజరత్నం కొమ్ము నరేష్ బెల్లంకొండ పృథ్వి నాదెండ్ల వెంకటేష్ గుగ్గిళ్ళ వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

## చిన్నమండవ గ్రామ రాజకీయాల్లో బీఆర్ఎస్‌కు మరింత బలం

- **మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ గవర్నమెంట్ ఇది కాయం**



**చింతకాని మే21 ప్రజాజ్యోతి ప్రతినిధి :**మండల పరిధిలోని చిన్నమండవ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మరీదు నరేష్ తన అనుచరులతో కలిసి గురువారం గులాబీ గూటికి చేరారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు చిన్నమండవలోని ఆయన స్వగృహంలో కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ యువ నాయకుడు మరీదు నరేష్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం ద్వారా గ్రామ స్థాయిలో పార్టీకి మరింత బలమైన సపోర్ట్ ఏర్పడుతుందని పార్టీ ముఖ్య నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రజల్లో మంచి గుర్తింపు, యువతలో ఆదరణ కలిగిన నరేష్ చేరికతో బీఆర్ఎస్ పార్టీ గ్రామంలో మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందని నాయకులు పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న గ్రూపు రాజకీయాలు,అంతర్గత విభేదాలు ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తున్నాయని,అదే సమయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై స్పష్టమైన వైఖరితో ముందుకు సాగుతుండటంతో ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు.మరీదు నరేష్ చేరిక గ్రామ రాజకీయాల్లో కీలక మలుపుగా మారనుండగా కాంగ్రెస్ పార్టీకి ఇది ఓటమి సంకేతంగా రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మంకెన రమేష్, బీఆర్ఎస్ పార్టీ చింతకాని కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు,మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు,మాజీ సొసైటీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య,మరీదు లక్ష్మీనారాయణ,పర్చగాని వీరబాబు,పర్చగాని లక్షణ్,పర్చగాని వెంకటరాములు, పర్చగాని ఎల్లయ్యగారు,కొండపు రెడ్డి వెంకట రెడ్డి,దారెల్లి నాగరాజు కాశీమాల ప్రాంసిస్ అద్దెయ్య,మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొని కొత్తగా చేరిన కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు ప్రజల ఆశయాల కోసం గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీతో కలిసి ముందుకు సాగుదాం.

## ఉద్యోగ భద్రత కోసం ఈవోఏల సమ్మె

- **కల్లూరు లో గ్రామ, మండల స్థాయి కార్యకలాపాలు పూర్తి స్తంభన**



**కల్లూరు మే 21 ప్రజా జ్యోతి** కల్లూరు మండల ఐకెపి వివోఏలు నిరవధిక సమ్మెతో మండలంలో కార్యకలాపాలు నిలిచిపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. స్వయం సహాయక సంఘాల వారికి బ్యాంకు రుణాలు, గ్రామ సమాఖ్య, చిన్న సంఘాల సమావేశాలు, రుణాలు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్ ఆర్ ఎల్ ఎం రుణాలు, పాఠశాలలకు ఏకరూపు దుస్తులు, అంగన్వాడి యూనిఫామ్ ,గ్రామ సమైక్య రుణాలు, మండల సమైక్య నుంచి గ్రామ సమైక్యలకు రుణాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు సేవలు, గ్రామపంచాయతీ స్థాయి సేవలు, స్త్రీ నిధి రుణాలు, స్వయం సహాయక సంఘాల అకౌంటింగ్ 15 రకాల అంతర్జాల యాప్ లు కార్యకలాపాలు రుణ సేవలు జీవనోపాదులు మహిళకు అందిస్తున్న సంక్షేమ పథకాలు సుమారుగా 100 కేంద్ర, రాష్ట్ర సంక్షేమ పథకాలు వివో ఎలనిరవధిక సమ్మెతో పూర్తి స్థాయిలో నిలిచిపోవడంతో మహిళా సంఘాలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వివోఏలకు ఉద్యోగ భద్రత, వేతనం 20000 ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు పరచాలని, అర్హులైన వారికి సీసీ పదోన్నతి కల్పించాలని, కోరుతూ ఈనెల 18వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నందున పూర్తిస్థాయిలో గ్రామ, మండల స్థాయిలో కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని పనులు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. గత 20 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనంతో వెట్టిచాకిరికి గురవుతూ ఉన్నామని అధికారులు ప్రభుత్వం ఆలోచించి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నారు. లేనిచో దశల వారి ఆందోళనలు తో ఇంకా ఉధృతం చేస్తామని వివోఏలు హెచ్చరికలు చేస్తున్నారు..

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతరత్న , మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్య నారాయణ గౌడ్**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మైనారిటీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ మరియు జిల్లా కాంగ్రెస్ యకులు,శ్రేణులతో కలిసి ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు. అనంతరం మయూరి సెంటర్ నందు స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహానికి నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో నాగండ్ల దీపక్ చౌదరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ నూతన ఆర్థిక,సాంకేతిక సంస్కరణల పితామహులని,అదేవిధంగా యూత్ ఐకాన్ గా అత్యంత పిన్న వయసులో భారతదేశ ప్రధానిగా చేపట్టి దేశ సాంకేతిక ప్రగతికి బలమైన పునాదులు వేసి నేడు మనం అనుభవిస్తున్న డిజిటల్ విప్లవానికి,టెలికమ్యూనికేషన్ రంగానికి ఆయన ఆద్యులని,సాంకేతిక పరిజ్ఞానం భారతదేశ భవిష్యత్ కు అత్యంత అవసరం అని నమ్మి వాటిని ప్రజల చెంతకు చేర్చినదూరదృష్టి గల గొప్ప దార్శనికుడని, అదే విధంగా భారతదేశ ప్రజాస్వామ్యాన్ని అట్టడుగు వర్గాల ప్రజల స్థాయికి చేర్చాలనే లక్ష్యంతో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతంచేసి,యువతకు 18 సంవత్సరాలకు ఓటు హక్కు కల్పించి యువతకు రాజకీయ అవకాశం కల్పించిన ప్రజాస్వామికవాది అని దేశ సమగ్రతకు , ఐక్యతకోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుడని, రాజీవ్ గాంధీ ఆశయాలైన శాంతి,అభివృద్ధి మరియు లౌకికవాద సూత్రాలను ముందుకు తేలుకెళ్ళటమే మనం వారికిచ్చే నిజమైన నివాళి అని ఈ స్ఫూర్తిదాయకమైన రోజున దేశ





అభివృద్ధికి పాటు పడతామని ప్రతిజ్ఞ చేయించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భానోత్ బాలాజీ నాయక్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కిలారి అనిల్ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బండి మాధవ రావు,నగర ఓబీసీ సెల్,మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ కైసర్ అబ్బాస్ బేగ్,నగర కాంగ్రెస్ నాయకులు పల్లెబోయిన చంద్రం,శంకర్ నాయక్, జహీర్ భాయ్,ఫజల్,వెంకట్రావు నాయక్, బీరెడ్డి రమేష్,నూకారపు వెంకటేశ్వర్లు, నారపోగు సుదర్శన్, రమణ, బండి నాగేశ్వర రావు, కమతం రామకృష్ణ,షేక్ రషీద్,అష్రిఫ్, నాళం సతీష్, సాధే శంకర్,6ఆశబోయిన శ్రీశైలం,కాశీని శ్రీనివాస్,బొమ్మ ఉదయ్ ,లక్ష్మీ, ప్రతిభారెడ్డి, భవాని, పుష్ప, చంద్రిక తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ బర్త్ డే సెలబ్రేషన్ వేడుకలు

**చింతకాని మే21ప్రజాజ్యోతి ప్రతినిధి** :తిర్లాపురం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం చింతకాని మండలం తిర్లాపురం గ్రామంలోని బుధవారం నాడు గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ సేవా సమితి ప్రెసిడెంట్ నున్నా నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ,జె.ప్రేమ్ కుమార్ ఎన్.విజయ్,రావూరి జానుబాబు, తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,గోగుల నరసింహారావు,తిర్లాపురం జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రావుట్ల ఉపేందర్, జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్, సభ్యులు,అభిమానుల రాకతో జనసంద్రంగా మారింది. నలుమూలల నుండి వచ్చిన వేలాది మంది ఫ్యాన్స్ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ బాణసంచా కాల్చారు.తమ ప్రియతమ నటుడికి శుభాకాంక్షలు చెప్పేందుకుజన్మదిన వేడుకలు భారీ కేక్ తెచ్చి కట్ చేసి అభిమాన సమక్షంలో ఈ వేడుక ఘనంగా నిర్వహించారు.జూనియర్ ఎన్టీఆర్ పాటలతో నృత్యాలు చేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు భాగంగా



ఖమ్మంలోని ఎన్టీఆర్ సేవాసమితి నిర్వహించిన రక్తదానం శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. తదనంతరం 300 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయితం జోసెఫ్, ఐతం కిషోర్,ఐతం రమేష్,దారెల్లి గోపాలరావు,గోగుల బ్రహ్మం, గోగుల గోపి,గోగుల ఆనందరావు, గోగుల ప్రభాకర్, గోగుల భార్గవ్, బెల్లంకొండ కళ్యాణ్,బెల్లంకొండ మహేష్, వేముల కోటేశ్వరరావు,గోదా ప్రసాదరావు, మడిపల్లి రామకృష్ణ,మడిపల్లి సైదులు,బండి సైదులు, ఏస్.నాగేశ్వరావు,మడిపల్లి పెంటయ్య, గోగుల నవీన్, చాపలమడుగు నరేష్,చాట్ల అరవింద్,అశోక్,మంగరావు, బండి యాకోబ్,బండి గోపీనాథ్,మడిపల్లిశ్రీను,గోగుల సతీష్,పుట్ట సురేష్,రావుట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి

- **ప్రజా దర్బార్ లో వినతుల స్వీకరణ**




**కల్లూరు, మే 21 : ప్రజా జ్యోతి** భారతరత్న, దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని ఖమ్మం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం జిల్లా కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యురాలు ఇజ్జుగాని శ్రీలత రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం దేశ ఆధునీకరణ, యువశక్తి సాధికారత, సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి రాజీవ్ గాంధీ అందించిన విశేష సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రతి గురువారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతి పత్రాలను సేకరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి, కార్యవర్గ సభ్యురాలు ఇజ్జుగాని శ్రీలత, దామ స్వరూప, చల్ల ప్రతిభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం..

- రూ.4.02 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకు స్థాపన..
- తెల్దారుపల్లిలో రూ.9 కోట్లతో ప్రగతి పనులు..
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి..





**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి:** ప్రజల సంక్షేమంతో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గురువారం ఏదులా పురం మున్సిపాలిటీ 14వ వార్డు పరిధి లోని తెల్దారుపల్లి నుంచి రాముడు చెరువు మీదుగా ఖమ్మం–కోదాడ రహ దారి వరకు రూ.4.02 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 3.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెల్దారుపల్లి ప్రాంతంలో ఇప్పటికే రూ.9 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామని, తాజా రోడ్డు నిర్మాణంతో స్థానికులకు రవాణా ఇబ్బందులు తొలగనున్నా యని పేర్కొన్నారు. ఎన్నికల హామీల న్నింటినీ ప్రభుత్వం క్రమ పద్ధతిలో నెర వేరుస్తోందని.. ఇందిరమ్మ ఇళ్లు, మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగు తుందన్నారు.

**››› త్వరలోనే కొత్త ఆసరా పింఛన్లు..**

రాబోయే మంత్రివర్గ సమావేశంలో కొత్త ఆసరా పింఛన్ల మంజూరుపై కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి వెల్లడించారు. నిరుద్యోగ యువతకు ఇప్పటికే 72 వేల ఉద్యోగాలు కల్పించా మని, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయడంతో పాటు సన్నధా న్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నా మని వివరించారు. గురుకుల విద్యా ర్థుల డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మో టిక్ ఛార్జీలను 200 శాతం పెంచినట్లు గుర్తుచేశారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాల పట్టాలను మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

- రాజీవ్ గాంధీ సేవలు చిరస్మణీయం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి యాదవ్



**చింతకాని మే21 ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండల పరిధిలోని నరసింహపురం గ్రామంలోని భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ జీవితం దేశానికి అంకితం చేశారు. భారతదేశాన్ని ఏర్పాటు వాదుల నుండి కాపాడ టంలో గాంధీ కుటుంబం ప్రాణాలను ప్రాణంగా పెట్టి దేశం కోసం పాటుప డ్డారు.అని గుర్తు చేసారు.ఆధునిక భారత నిర్మాణానికి దూరదృష్టితో కృషి చేసిన మహానేత రాజీవ్ గాంధీ భారత దేశ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి.అని పేర్కొన్నారు.మహా నేత రాజీవ్ గాంధీ ఆశ యాలను సేవలను బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ మరియు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క సారథ్యంలో కొనసాగిస్తామ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు నన్నక శ్రీనివాసరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మదుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ కార్యదర్శి కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున, షేక్ కాసిం, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ,చింతకాని మండల మహిళా అధ్య క్షురాలు తోటకూరి ప్రగతి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ పాషా,సర్పంచులు లోయ ఉపేందర్,ఓర్స్ వీరభద్రం,వంగూరి రమేష్,కంచం కోటేశ్వరావు,తా ళ్ళూరి రమేష్, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ సట్టు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరులో బడి బాట...



**కల్లూరు, మే 21 : ప్రజా జ్యోతి** కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో గురు వారం విద్య వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మక తను పెంపొందించి, విద్యా ప్రణాళికలపై అవగాహన కల్పించేందుకు ఉపాధ్యా యుల ఆధ్వర్యంలో 'బడి బాట' కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, అందుతున్న పథకాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రభుత్వ పాఠశాలలోనే లభిస్తుందని, తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యా ర్థులు గ్రామ పెద్దలు కంచాపోగు వెంకటేష్, గురవయ్య, వెంకన్న, సూరిబాబు, రవి, బుచ్చిబాబు, యేసు, శ్రీను, సత్యానందం, రవితేజ తదితరులు పాల్గొన్నారు

## తీర్థాల కొనుగోలు కేంద్రంలో అగ్నిప్రమాదం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామం లోని ధాన్యం కొనుగోలు కేంద్రం సమీపంలో రైతులు పొలాల్లో చెత్తకు నిప్పంటించడంతో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. వడ గాలులు బలంగా వీయడంతో మంటలు వేగంగా వ్యాపించి కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేసి నిల్వ ఉంచిన వరి ధాన్యం బస్తాలకు అంటుకున్నాయి. దీంతో అక్కడ ఉన్న వరి బస్తాలు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుని దగ్ధమయ్యాయి. మంటలను గమనించిన రైతులు వెంటనే వాటిని ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ, ఈదురుగాలుల కారణంగా మంటలు అదుపులోకి రాక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఆలస్యంగా స్పందించారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా "మా వద్ద ఫైర్ వాహనాలు అందుబాటులో లేవు" అని అధికారులు చెప్పినట్లు రైతులు వాపోయారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు 50 వరి ధాన్యం బస్తాలు పూర్తిగా దగ్ధమయ్యాయని, దాంతో 50వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతులు తెలిపారు. మంటలు పూర్తిగా అదుపులోకి రాకపోతే మరింత ధాన్యం నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మండల సాయి విత్తనాల డీలర్లతో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం...

- నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై సూచన...





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు రైతు వేదిక నందు ఇన్ పుట్ డీలర్లతో మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయబడినది. ఈ సమావేశానికి మండల వ్యవసాయ అధికారి జె ఉమా నగేష్, ఖమ్మం రూరల్ ఎస్సై రాయుడు హాజరు కావడం జరిగింది . ఈ సమావేశంలో హెర్బిసైడ్. టోలరెంట్ ( హెచ్ టి ) పత్తి విత్తనాల సాగుపై ప్రభుత్వ అనుమతి లేనందున హెచ్ టి విత్తనాలు విక్రయించడం లేదా కొను గోలు చేయడం చట్టరీత్యా నేరమని, గ్రామస్థాయిలో విక్రయించే వ్యక్తుల వివరా లను అందజేయవలసిందిగా కోరడమైనది. విత్తనాలు స్టాకు అధికృత డిస్ట్రిబ్యూ టర్ లేదా కంపెనీ వారి వద్ద నుంచే తీసుకోవాలని అట్టి స్టాకుకు సంబంధించి ఇన్వాయిస్, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, లైసెన్స్ తీసుకోవాలని సూచించడమైనది. విత్తనాలు లైసెన్స్ విధిగా షాప్ నందు ప్రదర్శించవలెను అని సూచించడం జరి గినది. రైతులకు విత్తనాలు విక్రయించేటప్పుడు విత్తనాల రసీదుకు సంబం ధించి పూర్తి వివరాలు లాట్ నెంబర్, కంపెనీ వివరాలను బిల్లునందు పొందు పరిచి సదరు రైతు సంతకాన్ని తీసుకోవాలని అదేశించడమైన్నది. పారాక్వాట్ అమ్మకాలపై నిషేధం ఉన్నందున పారాక్వాట్ కొనుకోలు అమ్మకాలు చేపట్ట రాదని సూచించడం జరిగింది . షాపు నందు విక్రయించే పురుగుమందులకు సంబంధించి ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్ లైసెన్స్ నందు ఉండే విధంగా చూసుకో వాలి. ఎరువులకు సంబంధించి ఫారం O ఉన్న ఎరువులను మాత్రమే షాపు నందు విక్రయించాలని, ఈపాస్ మరియు ఫిజికల్ స్టాక్ తేడా లేకుండా విక్ర యాలు జరపాలని సూచించడం జరిగింది. SI రాయుడు గారు మాట్లాడుతూ గ్రామాలలో తిరుగుతూ రైతులను మోసం చేసి విక్రయించే నకిలీ విత్తనాలకు సంబంధించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ సమావేశం నందు కూసుమంచి డివిజన్ సాంకేతిక వ్యవసాయ అధికారి కందుల అరుణ తో పాటు తల్లంపాడు వ్యవ సాయ విస్తరణ అధికారి వి. హిమబిందు, ఖమ్మం రూరల్ మండల డీలర్ల అధ్య క్షుడు పెడెల్లి మహేష్, డీలర్లు పాల్గొనడం జరిగినది.

## ఖమ్మం పట్టణంలోని అన్ని ప్రాంతాలలో అంతరాయం

- సూపరింటెంటెంటింగ్ ఇంజనీరింగ్ ఇ శ్రీనివాసచారి

**ఖమ్మం ప్రజాజ్యోతి:** ఖమ్మం పట్టణంలోని 132/33 కేవీ ఉపకేంద్రంలో అత్య వసర మరమ్మతుల కారణంగా ఉదయం 07:00 గంటల నుండి 09:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.ఖమ్మం పట్టణంలోని అన్ని ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగును.విద్యుత్ వినియోగదారులు సహకరించగలరు.

## పేకాట స్టావారాలపై పోలీసులు దాడి

- కుంచపర్తి గ్రామ శివారులో ఐదుగురు పేకాట రాయుళ్ళు అరెస్ట్ - 6వేల 8వంద లు నగదు, బైకులు స్వాధీనం. 6సెల్ ఫోన్ లు లభ్యం



**వేంసూరు. మే 21 ప్రజాజ్యోతి** మండల పరిధి లోని కుంచపర్తి గ్రామ శివా రులో పేకాట స్థావ ర ంపై పోలీసులు దాడి చేశారు. ఐదుగురిని అదుపులోకి తీసుకొని 6,800 నగదు, ఆరు మోటారు సైకిళ్ళు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్ఐ కవిత తెలిపారు. ఏసీబీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు విశ్వసనీయ సమా చారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట కార్డులను స్థావ రంలో లభ్యమైనట్లు సమాచారం.